92.68 శాతం రైతుబంధు చెల్లింపు

- ఎన్నికల తర్వాత రైతు భరోసా అమలు

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో రైతుబంధు చెల్లింపులు 92.68 శాతం పూర్తయ్యాయి. యాసంగి చెల్లింపుల్లో రూ.5,575 కోట్లకు పైగా సొమ్మును రైతుల ఖాతాల్లో జమచేశాం. ఈ ఏడాది మార్చి 28వ తేదీ నాటికి మొత్తం 64,75,320 మంది రైతుల ఖాతాల్లో రైతు బంధు డబ్బులను జమ చేశామని వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఐదు ఎకరాలలోపు భూములున్న రైతులందరికీ రైతు బంధు చెల్లింపులు పూర్తయ్యాయి. దీనితో 1 కోటి 11 లక్షల 49 వేల 534 ఎకరాలకు యాసంగి సీజన్ రైతు బంధు సాయం అందింది. ఇప్పటివరకు జరిగిన చెల్లింపుల ప్రకారం ఒక ఎకరం లోపు ఉన్న రైతులు 22,24,870 మంది కాగా, రెండెకరాల లోపు ఉన్న రైతులు 17,72,675 మంది ఉన్నారు. మూడెకరాల లోపు రైతులు 11,30,788 మంది కాగా, నాలుగెకరాల లోపు 6,54,419 రైతులు, అయిదెకరాల లోపు 4,92,568 మంది రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ అయినట్టు వ్యవసాయ శాఖ వెల్లడించింది.

ఫోన్ ట్యాపింగ్ చేసి...

భార్యాభర్తల మాటలు విన్నారు

- జైల్లో చిప్పకూడు తినాల్సి వస్తుంది
- వాల్మీకి బోయలను అందుకుంటాం : సిఎం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ చేసి, భార్యాభర్తలు ఏం మాట్లాడుకున్నారో కూడా విన్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ట్యాపింగ్ చేసి వింటే ఏమవుతుందంటూ మాజీ మంత్రి కెటిఆర్ మాట్లాడుతున్నారనీ, అలా చేసిన వారు జైల్లో చిప్పకూడు తినాల్సి వస్తుందని హెచ్చరించారు. కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి తగిన ఫలితం ఉంటుందని హెచ్చరించారు. ట్యాపింగ్‌పై విచారణ జరుగుతుందనీ, తప్పకుండా చర్యలు ఉంటాయని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండి కూడా ఆనాడే తాము అధికారులకు చెప్పినా వినలేదన్నారు. ఇవాళ జైలుకు వెళ్తే.. అటు వైపు బిఆర్ఎస్ నేతలెవరూ చూడటం లేదన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షులు జి చిన్నారెడ్డితో కలిసి శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సిఎం విలేకర్లతో మాట్లాడారు. తనకు ఓటు విలువ తెలుసనన్నారు. అందుకే ఢిల్లీ నుంచి వచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసినట్టు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి వంశీచంద్‌రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వాల్మీకి, బోయలను ఆదుకునే బాధ్యతను తాము తీసుకుంటామన్నారు. గద్వాల్, అలంపూర్ ప్రాంతంలోని బోయల గురించి తనకు తెలుసని చెప్పారు. ఇప్పుడు వారందరూ ఒకవైపు రావాలని కోరారు. ఎవ రు ఏ సమస్యతో వచ్చినా వాటి పరిష్కారం కోసం పని చేస్తానని భరోసా ఇచ్చారు.

తుక్కుగూడ సభపై ఫోకస్

ఏప్రిల్ ఆరున రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభపై ఫోకస్ చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించేలా ఆ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలోని మ్యానిఫెస్టో కమిటీకి సలహాలు ఇవ్వాలని నేతలకు సూచించారు. ఎఐసిసి మేనిఫెస్టోలోని ఐదు న్యాయ్ గ్యారంటీల ప్రచారాన్ని విస్తృతంగా చేస్తూ.. కేంద్రంలో తెలంగాణకు సంబంధించిన పెండింగ్ పనులను మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, సలహాదారులు, నామినేటెడ్ పోస్టుల్లో పదవులు పొందిన వారిని అభినందిస్తూ తీర్మానం చేశారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న విఘ్నేశ్

టియులో పెంచిన కాన్వకేషన్ ఫీజును తగ్గించాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రూ.700 గా ఉన్న కాన్వకేషన్ ఫీజును ఐదు రెట్లు పెంచడం దారుణమని, పెంచిన ఫీజును తగ్గించాలని ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26 తేదీన తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ పాసైన విద్యార్థులు తీసుకునే కాన్సోలిడేటెడ్ మెమో, ఓడీ, కాన్వకేషన్ మెమోలకు సంబంధించిన ఫీజులను రూ.700 నుంచి రూ. 3500కు.. అంటే ఒకేసారి ఐదు రేట్లు పెంచడం దారుణమన్నారు. కాన్వకేషన్ ఫీజుకు సంబంధించి ఇతర యూనివర్సిటీలైన ఒయు, కాకతీయ, శాతవాహన కన్నా అధికంగా తెలంగాణ యూనివర్సిటీ యంత్రాంగం విద్యార్థుల నుంచి వసూలు చేయడం సమంజసమా అని ప్రశ్నించారు. కాన్వకేషన్ ఫీజును వెంటనే తగ్గించాలని లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి పవన్, విశాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా శ్రీమతి వడ్లమూడి సీతా లక్ష్మి, ప్లాట్ నెం.154, సర్వే నెం.255, మణికొండ జాగీర్ గ్రామం, రాజేంద్రనగర్ మండలం, పాత గండిపేట్ మండలం, హైదరాబాద్ యొక్క యజమాని దానిని రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4153/2013, తేదీ.19/03/2013 ద్వారా పొందినది, ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్, రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3849/2003, తేదీ.28/03/2003 పోయింది.

పైన పేర్కొన్న ఒరిజినల్ డాక్యుమెంట్‌ను గుర్తించిన ఎవరైనా వ్యక్తి పైన పేర్కొన్న ఆస్తిపై ఏదైనా క్లెయిమ్ లేదా హక్కులు కలిగియున్న వారు, ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 7 రోజులలోపు దయచేసి సి.రవీంద్రనాథ్ రెడ్డి, అడ్వకేట్, మొబైల్ నెం.8008004027, # 1-5-471, అయ్యప్ప నగర్ కాలనీ, ఓల్డ్ అల్వాల్, సికింద్రాబాద్-500 010 వారిని సంప్రదించండి.

IN THE COURT OF THE HON'BLE XI ADDL DISTRICT AND SESSIONS JUDGE (DEDICATED COMMERCIAL COURT) BANGALORE RURAL DISTRICT BANGALORE

MISCELLANEOUS PETITION No. 15/2023

BETWEEN : Union Bank of India ...Plaintiff

AND : Mrs. Prathima Rao .S ...Defendant

NOTICE

To, **Mrs. Prathima Rao .S**, Aged about 43 years, W/o Umamaheshwar Rao, C/o Milestone Associates and Prathima Traders, M-32/2, Avalapalli HUDCO, Bagalur Road, Hosur-635101.
No. 201, Laya Apartments Raage Towers, Flat #240-243 Pragathi Nagar, Hyderabad-500090.
No. H-150, Avalapalli HUDCO, Bagalur Road, Hosur-635101. **...Defendant**

Whereas the Plaintiff Bank by name Union Bank of India has filed miscellaneous petition for restoration in Comm OS No. 99/2023 against the defendants for recovery of money. Wherefore you are hereby summoned to appear before this Hon'ble Court **at 11:00 am on 18.04.2024,** in person or through an Advocate duly instructed failing which the matter will be heard and disposed off placing you exparte.

Given under my hand and seal of this court dated 26th day of March 2024.

By order of the Court, Sheristedar, X Addl. District & Sessions Court, Bengaluru Rural District, Bengaluru.

Advocate for Plaintiff : **N.S. Nanaiah**
Sai Associates, Off: No.27/B, Deccan Palms Ananthnaga Phase II Electronic City, Bangalore - 560 100.

ప్రలోభాల కట్టడికి సి-విజిల్

- గత అసెంబ్లీ ఎన్నికల్లో యాప్ పనితీరు భేష్
- పార్లమెంట్ ఎన్నికల కోడ్‌తో అందుబాటులోకి తెచ్చిన ఇసి
- ఈ యాప్‌తో ఫొటో, ఆడియో, వీడియో ఆధారంగా ఫిర్యాదు



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తుంటారు. వారికి తాయిలాలు పంచి ప్రలోభాలకు గురిచేయడంతో పాటు భయభ్రాంతులకు లేదా బలవంతంగా ప్రభావితం చేసే అవకాశముంది. సదరు అభ్యర్థుల చట్టవ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవడంతో పాటు ఓటర్లు ఫిర్యాదు చేసేందుకుగాను ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్‌తో ఎన్నికల ప్రవర్తన నియమావళికి వ్యతిరేకమైన ఓటర్లకు డబ్బు పంపకాలు, ఇతరత్రా వంటి వాటిపై ఫిర్యాదు చేయవచ్చు. ఫోటోలు, ఆడియో, వీడియోల ఆధారంగా వాటిపై ఫిర్యాదు చేసేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ యాప్ మంచి ఫలితాలు ఇచ్చిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

15 నిమిషాల్లో ఘటనా స్థలానికి..

త్వరలో లోక్‌సభకు జరగనున్న ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు, మద్యం, డబ్బు పంపిణీపై నిఘా పెట్టేందుకుగాను ఎన్నికల కమిషన్ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనుంది. రాష్ట్రంలో 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఈసీ మొదటిసారి ఈ యాప్‌ను ఉపయోగించింది. అప్పట్లో ఈ యాప్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీ-విజిల్ యాప్‌ను వినియోగించగా. 7వేలకు పైగా ఫిర్యాదులు అందగా.. ఇందులో దాదాపు 90శాతం ఫిర్యాదులకు నిర్ణీత 100 నిమిషాల్లోనే చర్యలు తీసుకున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. ఇదిలావుంటే ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న వారెవరైనా ప్లే స్టోర్ నుంచి సీ-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ఫోన్ నంబర్ నమోదు చేస్తే ఓటీపీ వస్తుంది. మీ పేరు, జిల్లా, పిన్‌కోడ్ వంటి వివరాలు ఎంటర్ చేయమంటుంది. అనంతరం ఫొటో, ఆడియో, వీడియో మూడు రకాల ఆప్షన్లు కనిపిస్తాయి. లైవ్ లొకేషన్ ఆన్ చేసి అక్కడి పరిస్థితుల ఆధారంగా ఆప్షన్ ఎంపిక చేసుకుని ప్రొసీడ్ కొడితే నేరుగా సంబంధిత అధికారులకు విషయం చేరిపోతుంది. ఇంగ్లీష్‌లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించవచ్చు. అప్‌లోడ్ చేసిన 5 నిమిషాల్లో సమాచారాన్ని ఫీల్డ్ యూనిట్‌కు పంపిస్తారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిస్టిక్ సర్వైలెన్స్, రిజర్వ్ బృందాల సభ్యులు 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటారు. 30 నిమిషాల్లో వివరాలు సేకరించి రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు. 50 నిమిషాల్లో బాధ్యులపై చర్యలకు ఉపక్రమిస్తారు. ఇలా ఫిర్యాదు చేసిన 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటారు. సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచుతారు. కాగా, సి-విజిల్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లు, ఫోన్ నెంబర్లను ఈసీ రహస్యంగా ఉంచుతుంది. అంతేగాక బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారనే అంశాన్ని కూడా ఫిర్యాదుదారులకు చేరవేస్తారు. కాబట్టి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కండ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి. సి-విజిల్ యాప్‌ను ఎక్కువ మంది డౌన్‌లోడ్ చేసుకునేలా, ప్రలోభాలపై ఫిర్యాదు చేసేలా విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అధికారులు వివరిస్తున్నారు. కాగా, ఈ యాప్ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల భౌగోళిక సరిహద్దుల్లో మాత్రమే ఇది పని చేస్తుంది. ముందుగా తీసిన చిత్రాలు, వీడియోలను అనుమతించదు. నేరుగా యాప్ ద్వారా తీసిన వాటినే అప్‌లోడ్ చేయడానికి వీలవుతుంది. ఒక వ్యక్తి ఎన్ని ఫిర్యాదులైనా చేయవచ్చు.

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను గట్టెక్కించాలి

- సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి బండి సంజయ్ లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిరిసిల్ల వస్త్రపరిశ్రమను సంక్షోభం నుంచి గట్టెక్కించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కోరారు. శుక్రవారం ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. "సిరిసిల్లలో నాలుగు నెలలుగా యజమానులు, నేత కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి మీకు తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన రూ.270 కోట్లను ఇంతవరకు చెల్లించలేదు. కొత్త ఆర్డర్లు ఇవ్వట్లేదు. దీంతో యజమానులు పరిశ్రమను బంద్ పెట్టారు. ఫలితంగా వస్త్ర పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి పనిచేస్తున్న దాదాపు 20 వేల మంది పవర్ లూమ్, అనుబంధ రంగాల(వార్పిన్, సైజింగ్, డైయింగ్..) కార్మికులు పస్తులుంటున్నారు. బకాయిలు చెల్లించి కొత్త ఆర్డర్లతో వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని ఆసాములు, కార్మికులు 27 రోజులుగా సమ్మె చేస్తున్నారు. అయినా, ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం బాధాకరం. వారి డిమాండ్లు న్యాయమైనవే. వెంటనే మీరు స్పందించి సమ్మె విరమింపజేయడంతోపాటు బకాయిలను వెంటనే విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలి" అని కోరారు. పవర్‌లూమ్ కార్ఖానాలకు 24 ఏండ్ల నుంచి 50 శాతం సబ్సిడీతో అందిస్తున్న విద్యుత్తును ఇప్పుడు నిలిపివేయడంతో రెట్టింపు బిల్లులు వస్తున్నాయని వాపోయారు. ఆసాములు ఆ బిల్లులు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో కోట్లాది రూపాయల విద్యుత్ బకాయిలు పేరుకుపోయిన విషయాన్ని గుర్తుచేశారు. తక్షణమే విద్యుత్ బకాయిలను మాఫీ చేయాలని, సబ్సిడీని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు కార్మికులకు ఇవ్వాల్సిన పది శాతం యార్న్ సబ్సిడీని వెంటనే అందించాలనీ, నేత కార్మికుడిని ఆసామి చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం రూ.370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన 'వర్కర్ టు ఓనర్' పథకం అర్థాంతరంగా నిలిచిపోయిందనీ, ఈ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు.

PUBLIC NOTICE

It is to inform to the General Public at large that my client Mohd Imran S/o.Late Mohd Abdul Rasheed lost their original documents in the city civil court parking area vide Document No.6795/2001, Pass Book No.542, Plot No.1169, located at Srinidhi Enclave admea suring 300 sq.yards or 250 sq.metres situated at Auvshapur village, Ghatkesar, Rangareddy District, under SRO,. Ghatkesar of which my client is a absolute legal heir and owner of the property and further my client inform that if the documents are found by any one the same be informed to the below given number and address.

G.V. Associates
Veena
N.M. Sastry, D.B.A.V.Prasad, Advocates
Flat No.403, Sai Datta Residency, Saroornagar, Hyderabad, Contact No:7093926323

మంత్రి ఉత్తమ్‌కు విజ్ఞప్తి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

గుడిసె వాసులకు పట్టాలివ్వండి

- ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలివ్వాలి
- మంత్రి ఉత్తమ్‌కు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హుజూర్‌నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల పట్టణంలో పేదలు వేసుకున్న గుడిసెలకు శాశ్వత పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలివ్వాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. శుక్రవారం సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్వర్యంలో హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కమిటీ సభ్యులు గోకినపెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఏడేళ్ల నుంచి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 243, 244లో నిరుపేదలు 250 మంది గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు పట్టాలివ్వాలని అనేకమార్లు కలెక్టర్‌కి, సంబంధిత అధికారులకు, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. అయినా గుడిసెలను తొలగించి పేదలపైనా, నాయకులపైనా అక్రమకేసులు బనాయించి జైలులో పెట్టించి, అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదలకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షలు ఇస్తామన్న హామీని అమలు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పార్టీ హుజూర్‌నగర్ డివిజన్ కన్వీనర్ వాస పల్లయ్య, ఎస్‌డి హుస్సేన్, వాస కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

గ్రేటర్‌లో భానుడి భగభగ

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సూర్యప్రతాపం పెరిగింది. దీనితో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరింది. ఇండ్లలో ఎసిలు, ఫ్యాన్ల వినియోగం తప్పనిసరి అయ్యింది. ఈనెల 28న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 79.48 మిలియన్ యూనిట్ల రికార్డు స్థాయి విద్యుత్ వినియోగం నమోదైంది. సహజంగా ఇంత డిమాండ్ మే నెలలో ఉంటుంది. మార్చి నెలలోనే రికార్డుస్థాయి వినియోగం నమోదవ్వడంతో దక్షిణ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్‌పిడిసిఎల్) అవసరమైన ఏర్పాట్లు చేపట్టింది. గత ఏడాది (2023) మే 19వ తేదీ గ్రేటర్ పరిధిలో 79.33 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగింది. గత ఏడాది మార్చి నెలలో గ్రేటర్ పరిధిలో అత్యధిక విద్యుత్ వినియోగం 67.97 మిలియన్ యూనిట్లు మాత్రమే. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 22.7 శాతం పెరుగుదల నమోదైంది.

బ్యాంక్‌ల జిఎన్‌పిఎలు 2.1 శాతానికి తగ్గొచ్చు

- కేర్ రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ : వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25లో బ్యాంక్‌ల స్థూల నిరర్థక ఆస్తులు 2.1 శాతానికి పరిమితం కావొచ్చని కేర్ రేటింగ్ ఎజెన్సీ అంచనా వేసింది. 2023-24లో జిఎన్‌పిఎ 2.5-2.7 శాతంగా ఉండొచ్చని.. మొండి బాకీలు మెరుగుపడొచ్చని పేర్కొంది. అంతర్జాతీయ పరిణామాలకు తోడు నగదు లభ్యత మరింత కఠినతరం కావడం, రెగ్యూలేటరీలో మార్పుల వల్ల ఎన్‌పిఎలు తగ్గొచ్చని తెలిపింది. 2013-14లో 3.8 శాతంగా ఉన్న మొండి బాకీలు .. 2017-18 నాటికి ఏకంగా 11.2 శాతానికి ఎగిశాయి. ఆ తర్వాత అనేక పద్దులను మోడీ సర్కార్ పూర్తిగా రద్దు చేయడంతో క్రమంగా ఎన్‌పిఎలు తగ్గుతూ వస్తున్నట్లు కనిపించాయి.

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRIC JUDGE-CUM-MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL : KURNOOL
M.V.O.P.No.463/2021

Mouna Charishma,Minor Rep.by her natural Guardian Father C.Madhu Sudhan Rao. ...Petitioner

-Vs-

1. Basupalli Sadananda Reddy
2. M/s Bajaj Allianz GIC Ltd, by its Dy.Manager (Claims),Hyderabad.
3. Nalla Ramudu. ...Respondents

Notice to Respondent No.3

Nalla Ramudu S/o Yellaiah, Driver,aged about 50 years, D.No.2/101,Lal Bazar, Secunderabad, Telangana State,

Please take notice that the above petitioner has filed a case under M.V.Act against you and others for claiming compensation for the injuries sustained to the petitioner. The above case is posted to 22-4-2024 for your appearance. You are hereby instructed to appear in person or through any Advocate on that day at 10.30 a.m before the Hon'ble Court Otherwise the matter will be decided against you.

N.GURU SHANKARAIAH
Advocate for petitioner, Kurnool
Mobile No.9440768655

కార్వీ గ్రూప్ సంస్థ గుర్తింపు రద్దు

ముంబయి : కార్వీ గ్రూపునకు చెందిన మర్చంట్ బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహించే కార్వీ ఇన్వెస్టర్ సర్వీసెస్ లిమిటెడ్ (కెఐఎస్ఎల్) గుర్తింపును సెబీ రద్దు చేసింది. గతేడాది మార్చిలో సెబీ ఈ సంస్థలో తనిఖీలు నిర్వహించింది. కాగా.. ఆ సంస్థలో ఎటువంటి కార్యకలాపాలు కొనసాగడం లేదని గుర్తించింది. వ్యాపార బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించడానికి అవసరమైన సాధనా సంపత్తి లేదని నిర్ధారించింది. అదే విధంగా సంస్థ డైరెక్టర్ ఒకరు సెక్యూరిటీస్ మార్కెట్ వివాదంలో చిక్కుకున్నారు. దీంతో పాటు మర్చంట్ బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించడానికి అవసరమైన ఇతర నియమ నిబంధనలు సైతం పాటించడం లేదని, పైగా రిజిస్ట్రేషన్‌ను రెన్యువల్ చేయడానికి ఫీజు చెల్లించలేదని సెబీ గుర్తించింది. ఈ నేపథ్యంలోనే సంస్థ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది.

రూ.10వేల కోట్ల ఆదాపై అమెజాన్ దృష్టి

న్యూయార్క్ : పొదుపు చర్యల్లో భాగంగా వచ్చే కొన్నేళ్లలో రూ.10వేల కోట్లు (1.3 బిలియన్ డాలర్లు)ఆదా చేయాలని ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ యోచిస్తోంది. ఇందుకోసం ఆఫీసు స్పేస్‌ను తగ్గించుకోవాలని భావిస్తోందని సమాచారం. కొన్ని కార్యాలయ అంతస్తుల వినియోగాన్ని నిలిపివేయడంతో పాటు పలు అద్దె భవనాల ఒప్పందాలను రద్దు చేసుకోవాలని భావిస్తోంది. ఉద్యోగులు కార్యాలయాలను ఎలా ఉపయోగిస్తున్నారనే దానిపై విశ్లేషించడం ద్వారా అమెజాన్ వ్యాపారాల విభిన్న అవసరాల ఆధారంగా తాము తమ రియల్ ఎస్టేట్ పోర్ట్‌ఫోలియోను నిరంతరం సమీక్షిస్తున్నామని అమెజాన్ ప్రతినిధి బ్రాడ్ గ్లాసర్ పేర్కొన్నారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా

నేడు హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు

- 11 వామపక్ష పార్టీలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని 11 వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలు విమర్శించాయి. ప్రజల దృష్టిని బిజెపి పక్కదోవ పట్టిస్తున్నదనీ, మతోన్మాద విధానాలను ముందుకు తెస్తున్నదనీ, నియంతృత్వ విధానాలను అమలు చేస్తున్నదని తెలిపాయి. బిజెపి ప్రజా వ్యతిరేక, మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ శనివారం ఉదయం పది గంటలకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహించాలని నిర్ణయించాయి. వేదికపైకి నాయకులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్ ఆహ్వానిస్తారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు అధ్యక్షత వహించే ఈ సదస్సులో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు (సిపిఐ), సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జెవి చలపతిరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు, ఎంసిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఎస్‌యుసిఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురహరి, ఆరెస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బి సురేందర్‌రెడ్డి, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్‌రాజా, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న వక్తలుగా పాల్గొంటారు.

పెరిగిన విదేశీ మారకం నిల్వలు..

ముంబయి : వరుసగా ఐదో వారం భారత విదేశీ మారకం నిల్వలు పెరిగాయి. మార్చి 22తేదితో ముగిసిన వారంలో 140 మిలియన్ డాలర్లు పెరిగి 642.63 బిలియన్ డాలర్లకు చేరయని ఆర్‌బిఐ శుక్రవారం వెల్లడించింది. బంగారం రిజర్వ్ నిల్వలు 347 మిలియన్ డాలర్లు పెరిగి 51.49 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఐఎంఎఫ్‌లో ఫారెక్స్ నిల్వలు 27 మిలియన్ డాలర్లు తగ్గి 4.66 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. 2021 అక్టోబర్‌లో ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 645 బిలియన్ డాలర్లతో ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకాయి. ఆ తర్వాత తగ్గుతూ వచ్చాయి.

సరుకు రవాణాలో వాల్తేరు రైల్వే డివిజన్ రికార్డు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

సరుకు రవాణాలో ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ రికార్డు నెలకొల్పింది. గత రికార్డులన్నింటినీ అధిగమిస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ఈ నెల 26 నాటికి 75 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం మరికొద్ది రోజుల్లో ముగుస్తుందనగా రికార్డు నెలకొల్పడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత ఆర్థిక సంవత్సరం 69.6 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరగగా.. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంగళవారం నాటికి 75.64 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరిగినట్లు అధికారులు తెలిపారు. కొత్తవలస - కిరండూల్ మార్గంలో రికార్డు స్థాయిలో 22.88 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం లోడ్ చేయబడింది, ఇది గత సంవత్సరం కంటే 22.4 శాతం ఎక్కువ. వైజాగ్ పోర్టులో 20.66 మిలియన్ టన్నులు, అదానీ గంగవరం పోర్టులో 17.75 మిలియన్ టన్నులు లోడ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సహా అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ గత ఆర్థిక సంవత్సరం లోడింగ్ స్థాయిని మించి ఈ ఏడాది గణనీయమైన మెరుగుదల నమోదైంది. తాజా రికార్డు నేపథ్యంలో వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తాజా రికార్డు డివిజన్‌కు చారిత్రాత్మక మైలురాయి వంటిదన్నారు. సమన్వయం, వ్యూహాత్మక ప్రణాళికలు, కార్యకలాపాల సమర్థవంత నిర్వహణ వంటి అంశాలతో మంచి ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు.

టిసిఎస్‌లో 3.5 లక్షల మందికి ఎఐలో శిక్షణ

ముంబయి : కృత్రిమ మేధా (ఎఐ)కి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో అన్ని ఐటి కంపెనీలు ఆ విభాగంపై ప్రధాన దృష్టిని పెడుతున్నాయి. తమ ఉద్యోగులను ఆ విధంగా తీర్చిదిద్దే పనిలో పడ్డాయి. ఈ క్రమంలోనే దిగ్గజ టెక్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ఇప్పటివరకు జనరేటివ్ ఎఐ స్కిల్స్‌లో 3.5 లక్షల మందికి శిక్షణ ఇచ్చింది. ఈ ఏడాది జనవరిలో 1.5 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని తొలుత పేర్కొంది. ఇప్పటివరకు 3.5 లక్షల మందికి జనరేటివ్ ఎఐ విభాగంలో నిపుణులుగా మార్చడానికి కృషి చేసినట్లు తెలిపింది.

షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ నుంచి ఐపిఒ

ముంబయి : షాపూర్జీ పల్లోంజీ గ్రూపునకు చెందిన నిర్మాణ, ఇంజినీరింగ్ కంపెనీ ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఐపిఒకు సిద్ధం అయ్యింది. ఇందుకోసం సెబీకి ప్రాథమిక పత్రాలు సమర్పించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.7,000 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులోని రూ.150 కోట్లు మూలధన వ్యయానికి, నిర్వహణ మూలధనం వ్యయం కోసం రూ.350 కోట్లు, రూ.500 కోట్లు రుణ చెల్లింపులకు ఉపయోగించనున్నట్లు ఆ సంస్థ పేర్కొంది.

In the Court of the Ist Addl. District Judge, Eluru
I.A. 775/2022, O.S. 22/2020

Between:
Smt. Botchoti Nirmala Devi ***...Petitioner/ Plaintiff***
Vs
Sri. Batchoti Sivarama Rao and Others ***...Respondents/ Defendants***

To:
R-12: Sri Musinipalli Sandeep, S/o. Mohandas, Hindu, Male, age 42 years, Employee, R/o. Plot No. 14A, Dr.No. 181/10-3-13, East Maredupalli, Secunderabad, Secunderabad City Civil Courts.

పై నెంబర్ గ్రంథములో 1వ ప్రతివాది నుండి ది. 7-8-2020 Dc.No. 1544/2020 ను 11, 12 ప్రతివాదులు వ్రాయించుకున్న డాక్యుమెంట్‌ను Not Valied క్రింద డిక్లేర్ చేయించుకొనుటకు పై నెంబర్ గ్రంథము I.A. లో 11, 12 ప్రతివాదులుగా చేర్చుమని కోరుచూ దాఖలు చేసిన పై నెంబర్ I.A. 775/2022 లో 12వ ప్రతివాదికి ఏమైనా అభ్యంతరము ఉన్న యెడల పై కోర్టు వారు ఎదుట **ది. 25-4-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు గాని, మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేనియెడల పరోక్షంగా Order Pass చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

P.BHASKARA NARASIMHA MURTHY
Advocate, ELuru
Cell: 98481 43125

కరీంనగర్ గెలుపునకు హస్తం ఆపరేషన్ ఆకర్ష్

- విపక్ష కీలక నేతలతో హైకమాండ్ మంతనాలు
- ఏ క్షణాన్నైనా గోడదూకే ఛాన్స్!
- బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను ఢీకొట్టేందుకు మాస్టర్ ప్లాన్
- మానకొండూర్‌లో ఫస్ట్ వికెట్
- 'కమలం' పార్టీకి గుడ్‌బై చెప్పి 'హస్తం' గూటికి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని గెలిచేందుకు 'హస్తం' పార్టీ పక్కా వ్యూహంతో వెళ్తున్నట్టుగా కనిపిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా విపక్ష పార్టీల నుంచి వలసలకు గేట్లు తెరిచిన కాంగ్రెస్ హైకమాండ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కీలక నేతలను కలుపుకునేందుకు ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టింది. బరిలో నిలిచిన విపక్ష పార్టీల అభ్యర్థులిద్దరూ ఉద్దండులే కావడంతో వారిని ఢీకొట్టే మాస్టర్ ప్లాన్‌లో భాగంగానే కరీంనగర్ గులాబీ కీలక నేతలతో మంతనాలు మొదలయ్యాయనే టాక్ పొలిటికల్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. రెన్నెళ్లుగా పార్టీ నేతల అరెస్టులు, వారిపై పెరుగుతున్న కేసుల నడుమ అధికార పార్టీలో చేరితేతప్ప మనుగడ ప్రశ్నార్థకంగా ఉంటుందనే ఒత్తిళ్లు బీఆర్ఎస్ కీలక నేతలపై పెరిగినట్టు వినిపిస్తోంది. ఈ క్రమంలోనే మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ కమలం పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరారు.

రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. కరీంనగర్ సీటు మాత్రం పెండింగ్‌లో పెట్టింది. గతంలో ఇక్కడి నుంచి ఎంపిగా పని చేసి, తరువాత ఎన్నికల్లో పోటీ చేసిన సీనియర్ నాయకుడు పొన్నం ప్రభాకర్ ప్రస్తుతం హుస్నాబాద్ ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేస్తున్నారు. ఆ స్థానాన్ని భర్తీ చేయగల పొన్నం స్థాయి నాయకుడు కరువయ్యాడు. పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచిన బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల్దిరూ ఉద్దండులే కావడంతో వారిని ఢీకొట్టేందుకు సరితూగే అభ్యర్థితోపాటు పార్టీ బలాన్ని పెంచే పనిలో కాంగ్రెస్ హైకమాండ్ పడింది. అందులో భాగంగానే కరీంనగర్ పార్లమెంట్‌పై దృష్టిసారించినట్టు కనిపిస్తోంది.



విపక్ష నేతలతో మంతనాలు..

కరీంనగర్ పార్లమెంట్ పధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రస్తుతం మానకొండూర్, చొప్పదండి, వేములవాడ, హుస్నాబాద్ స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండగా.. సిరిసిల్ల, కరీంనగర్, హుజూరాబాద్‌లో బిఆర్ఎస్ శాసనసభ్యులు ఉన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మినహా మిగిలిన ఇద్దరినీ కాంగ్రెస్‌లో చేర్చుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ నేతపైనే ఫోకస్ పెట్టిన 'హస్తం' హైకమాండ్ రహస్యంగానే మంతనాలు జరుపుతూ ఆయన్ను అష్టదిగ్బంధనం చేస్తోందనే టాక్ పొలిటికల్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. భూకబ్జా కేసుల్లో రిమాండ్ అవుతున్న స్థానిక సంస్థల నేతల్లో ఆయన అనుచరులూ ఉండటంతో అధికార పార్టీలో చేరాలనే ఒత్తిళ్లు ఎమ్మెల్యేపై ఉన్నట్టుగా కనిపిస్తోంది. రాష్ట్రంలో బిఆర్ఎస్ కీలక నేతలుగా పేరుగాంచిన వారే కాంగ్రెస్‌లో చేరుతుండగా.. కరీంనగర్ ఎమ్మెల్యే పార్టీ మారడం పెద్ద విషయం కాదనే చర్చ కూడా సాగుతోంది. అయితే ప్రస్తుతం హుస్నాబాద్ నుంచి గెలిచి మంత్రిగా ఉన్న పొన్నం కరీంనగర్‌లో తిరిగి తన పట్టు నిలుపుకునే పనిలో పడ్డారు. తనకు పోటీగా గంగుల కమలాకర్ రాకను ఆయన తిరస్కరించే అవకాశాలూ లేకపోలేదు. మరోవైపు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బంధువైన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పార్టీ మారే వ్యక్తుల్లో ముందువరుసలో ఉంటారనే చర్చ మొదట్లోనే వచ్చింది. అయితే తాను పార్టీ మారే ప్రసక్తే లేదని, ప్రాణం ఉన్నంత వరకూ కెసిఆర్ వెంటే ఉంటానని కౌశిక్‌రెడ్డి ప్రకటించారు. అయినప్పటికీ మారుతున్న పరిస్థితుల్లో పార్టీ మారే అవకాశాలు లేకపోలేదనే అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. వీరిరువురే గాకుండా బిఆర్ఎస్‌లోని స్థానిక సంస్థల కీలక నేతలపైనా కాంగ్రెస్ దృష్టిసారించింది.

విపక్షసభ్యులిద్దరూ ఉద్దండులే!

కరీంనగర్ లోక్‌సభ పోరులో బిఆర్ఎస్ నుంచి బోయినపల్లి వినోద్‌కుమార్, బిజెపి నుంచి బండి సంజయ్ ఇద్దరూ ఉద్దండులేనని చెప్పొచ్చు. సుదీర్ఘ రాజకీయానుభవం, ఈ స్థానం నుంచే ఎంపిగా పని చేసిన అనుభవం సహా తమతమ పార్టీల్లో కీలక నేతలుగా ఎదిగారనే చెప్పొచ్చు.

ప్రస్తుతం బరిలో ఫైనల్ అయిన వారిద్దరినీ ఢీకొట్టేందుకు కాంగ్రెస్ ఆచితూచి అడుగులు వేస్తోంది. అందుకు బలమైన రాజకీయపునాదులున్న అభ్యర్థి కరువడంతో విపక్ష పార్టీలను బలహీనపరిచే పనిలో కాంగ్రెస్ పడింది. బిఆర్ఎస్, బిజెపి కేడర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకునే పనిని వేగిరం చేసింది. ఇప్పటికే ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోని స్థానిక సంస్థల నేతల్లో పదుల సంఖ్యలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన మానకొండూర్ బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆ పార్టీకి శుక్రవారం రాజీనామా చేసి.. తిరిగి తన మాతృపార్టీ కాంగ్రెస్‌లో చేరారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్

రాష్ట్రంలో బిఆర్ఎస్ ఖాళీ

- లోక్‌సభ ఎన్నికల్లో 13 లేదా 14 స్థానాలు కాంగ్రెస్‌కే : మంత్రి ఉత్తమ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో బిఆర్ఎస్ రోజురోజుకూ ఖాళీ అవుతోందని, ఆ పార్టీ గురించి మాట్లాడితే సమయం వృథా అని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30న నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని ముఖ్యమైనవారితో సమావేశం నిర్వహిస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బిజెపితోనే పోటీ ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందన్నారు. తెలంగాణకు ఇచ్చిన వాగ్దానాలను బిజెపి నెరవేర్చలేదని, ఓట్లు అడిగే హక్కు ఆ పార్టీకి లేదని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై మాట్లాడే మోడీ.. కేంద్ర సంస్థల రుణాలు ఎలా ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. అన్ని విధాలుగా మోడీ హయాంలో ప్రజాస్వామ్యం అణచివేయబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపికి, మోడీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 13 లేదా 14 స్థానాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ తదితరులు ఉన్నారు.

ఫ్యూజిఫిల్మ్ నుంచి అత్యాధునిక ఎండోస్కోపీ అల్ట్రాసౌండ్ మిషన్

- యశోదలో ఏర్పాటు

హైదరాబాద్ : డయాగ్నోస్టిక్ ఇమేజింగ్, సమాచార వ్యవస్థలలో అగ్రగామిగా ఉన్న ఫ్యూజిఫిల్మ్ ఇండియా అత్యాధునిక ఎరిటా 850 ఎండోస్కోపీ అల్ట్రాసౌండ్ మిషన్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. దీనిని దేశంలోనే తొలిసారి హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో ప్రారంభించినట్లు పేర్కొంది. ఇది జీర్ణశయాంతర వ్యాధులకు రోగనిర్ధారణ కచ్చితత్వం, ఇమేజ్ స్పష్టతను పెంచనుందని వెల్లడించింది.

గోల్డ్‌డ్రాప్‌తో రుచికరమైన వంటలు

- మితేస్ లోహియా

హైదరాబాద్ : అత్యంత నాణ్యమైన పదార్థాలతో తయారు చేయబడిన గోల్డ్ డ్రాప్ వంటనూనెతో ప్రతి వంటకంలో అసాధారణమైన రుచిని పొందవచ్చని గోల్డ్ డ్రాప్ సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ మితేష్ లోహియా పేర్కొన్నారు. ప్రస్తుత రంజాన్ మాసంలో రుచికరమైన విందుల కోసం ఉపయోగించవచ్చని ఓ ప్రకటనలో తెలిపారు. గృహిణిలు విశ్వాసంతో అసలైన రుచులను సృష్టించేందుకు వీలు కల్పించే వంటనూనెను అందించడం గర్వంగా ఉందన్నారు.

హునార్ మహోత్సవ్ ప్రారంభం

హైదరాబాద్ : గాంధీ స్మృతి దర్శన్ సమితి (జిఎస్‌డిసి) న్యూఢిల్లీ సహకారంతో హైదరాబాద్‌లో హునార్ మహోత్సవ్ హునార్ మహోత్సవ్ ఎక్స్‌పో ప్రారంభమైంది. జింఖానా గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన దీనిని శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇఒ డి మధుకర్ నాయక్ లాంచనంగా ప్రారంభించారు. భారత దేశపు హస్తకళలు, వంటకాలు, సంస్కృతి వారసత్వాన్ని ప్రతిబింబించేలా మార్చి 28 నుండి ఏప్రిల్ ఎనిమిది వరకు ఎగ్జిబిషన్ సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. దేశంలోని నలుమూలల నుంచి 350 మంది కళాకారులు, చేతివృత్తుల వారు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారన్నారు.

కేజ్రీవాల్ అరెస్ట్ మోడీ ప్రభుత్వ కుట్ర

చలో ఢిల్లీ పోస్టర్ విడుదల

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మోడీ ప్రభుత్వం కుట్ర పూరితంగానే అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. కేజ్రీవాల్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31 న నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిపక్షాలతో పోరాడే శక్తి లేకనే మోడీ అణచివేతకు పాల్పడుతున్నారని విమర్శించారు. దర్యాప్తు సంస్థల ముసుగులో ప్రతిపక్ష పార్టీలను, మీడియాతో సహా అన్ని సంస్థలను బంధించి నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న దశలో విపక్షాల గొంతును మూయించే ప్రయత్నంలో భాగంగా ఈ చర్యకు పాల్పడ్డారని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను చట్టవిరుద్ధంగా అరెస్టు చేశారని తెలిపారు.

నేటి నుంచి తాజ్ డక్కన్‌లో వస్త్ర ఎగ్జిబిషన్

హైదరాబాద్ : నగరంలోని తాజ్ డక్కన్‌లో మూడు రోజుల పాటు బ్రాండెడ్ దుస్తులు, వివిధ ఉపకరణాల ఎగ్జిబిషన్, అమ్మకాలను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మార్చి 30,31, ఏప్రిల్ ఒక్కటో తేది వరకు ఈ ప్రదర్శన ఉంటుందని శ్రీ ఖటు శ్యామ్ బాబా బ్రాండ్ స్టోర్ యాజమాని బిమల్ గొయాంక ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో 80 శాతం వరకు తగ్గింపు ధరలతో ఉత్పత్తులు లభ్యమవుతాయన్నారు. ఫ్యాక్టరీ నుండి నేరుగా విక్రయించడంతో చౌక ధరలకు పొందవచ్చున్నారు. పిల్లలు, పెద్దలకు సంబంధించిన అన్ని రకాల దుస్తులు సహా బూట్లు, ఫ్యాషన్ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు.

యువతి తలపై బండరాయితో మోదీ హత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

యువతీ తలపై బండరాయితో దాడి చేసి దారుణంగా హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పక్కన ఓ యువతి మృతదేహం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. యువతిని బండరాయితో మోదీ హత్య చేసినట్టు గుర్తించారు. వెంటనే క్లోస్ టీం, డాగ్స్ స్క్వార్డును రంగంలోకి దించి కీలక ఆధారాలు సేకరించారు. అయితే ఆ యువతి వద్ద లభించిన ఆధారాలతో హసన్‌నగర్ ప్రాంతానికి చెందిన సమీరాఖాన్‌గా (21) గుర్తించారు. వెంటనే ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అదే ప్రాంతానికి చెందిన మోహిన్ హైమద్‌తో సమీరాఖాన్‌కు ప్రేమ వ్యవహారం కొనసాగుతున్నట్టు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ యువతిపై అతడు లైంగికదాడి చేసి.. అనంతరం హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, సిఐ మధు పరిశీలించారు.

కావ్య వెంటే కడియం శ్రీహరి

- డైలమాలో బిఆర్ఎస్ నేతలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయాలు అనూహ్యంగా మారుతున్నాయి. తాజాగా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె డాక్టర్ కడియం కావ్య పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సిఎం కెసిఆర్‌కు గురువారం లేఖ రాశారు. దాంతో తండ్రి, కూతురు కాంగ్రెస్‌లో చేరనున్నట్టు బలంగా ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటికి రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, సంపత్ కుమార్ తదితరులు వెళ్లి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి త్వరలోనే తన అనుచరులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని ప్రకటించారు. కాగా, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కావ్య పేరును ఖరారు చేసే అవకాశమున్నట్టు తెలుస్తోంది. సిఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి ఖరారు విషయంలో ముందు నుంచి వేచి చూసే ధోరణి అవలంభించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 'కడియం' ఇచ్చిన షాక్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బిఆర్ఎస్ శ్రేణులు

ఏం జరుగుతుందో అర్థం కాని డైలమాలో పడ్డారు.

బిఆర్ఎస్‌కు అభ్యర్థి కరువు

పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు బిఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య ప్రకటించడంతో ఆ పార్టీకి అభ్యర్థి కరువయ్యారు. తాజాగా వరుస పరిణామాలతో అభ్యర్థి కోసం మాజీ సిఎం కెసిఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఫోన్‌లోనే చర్చలు జరిపినట్టు సమాచారం. సినీ నటుడు బాబు మోహన్‌ను రంగంలోకి దించాలని చర్చించినట్టు తెలుస్తోంది. తొలుత బిఆర్ఎస్‌లో చేరి ఒక పర్యాయం ఎమ్మెల్యే అయిన బాబుమోహన్‌ను అనంతరం పట్టించుకోకపోవడంతో బిజెపిలో చేరారు. తాజాగా బాబుమోహన్‌కు బిజెపి టికెట్ ఇవ్వకపోవడంతో ఆ పార్టీని వీడి కెఎ పాల్ ప్రజాశాంతి పార్టీలో చేరిన విషయం విధితమే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరుగుతున్న తాజా పరిణామాలతో బిఆర్ఎస్‌కు వరంగల్ పార్లమెంటుకు అభ్యర్థి కరువయ్యారనే ప్రచారం నేపథ్యంలో వెంటనే అభ్యర్థిని ప్రకటించడానికి మాజీ సిఎం కెసిఆర్ తీవ్రంగా అన్వేషిస్తున్నారు. ఈ రాత్రికే అభ్యర్థిని ప్రకటించే అవకాశమూ లేకపోలేదు.

కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్య..?

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య పేరును ఖరారు చేసే అవకాశమున్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది. వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్రపోటీ నెలకొంది. సిఎం రేవంత్‌రెడ్డి పక్కా స్కెచ్‌తోనే 'కడియం'ను రంగంలోకి దింపడానికి పావులు కదిపారు. ఈ క్రమంలో ఉద్దేశపూర్వకంగానే వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికను పెండింగ్‌లో పెట్టారు. గురువారం రాత్రి జరిగిన నాటకీయ పరిణామాలతో బిఆర్ఎస్ నేతలు ఖంగుతిన్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కేవలం ఒకే ఒక్క నియోజకవర్గం స్టేషన్ ఘన్‌పూర్‌లో మాత్రమే విజయం సాధించింది. ఇప్పుడు కడియం కాంగ్రెస్‌లో చేరితే వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాల్లో ఒక్క నియోజకవర్గంలోనూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేని పరిస్థితి ఏర్పడుతుంది.

ఆత్మగౌరవం గురించి మాట్లాడటం సిగ్గుచేటు

- కెకె, కడియం, దానం పదవులకు రాజీనామా చేయాలి : దాసోజు శ్రవణ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నీళ్లున్న చెరువులోకి కప్పలు దూకినట్టుగా తమ పార్టీని వీడుతున్నవాళ్లు ఆత్మగౌరవం గురించి మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందని బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. కేశవరావు, దానంనాగేదర్, కడియం శ్రీహరి తమ పదవులకు రాజీనామా చేసి పోవాలని డిమాండ్ చేశారు. దానం నాగేందర్ పదవి కచ్చితంగా పోతుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మన్నె గోవర్ధన్‌రెడ్డి, వికారాబాద్ జిల్లాపరిషత్ వైస్‌చైర్మెన్ బైండ్ల విజయ్‌కుమార్, నారాయణతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌లో ఉండగా ఆత్మగౌరవం దక్కలేదా? అని ప్రశ్నించారు. నాగేందర్‌ను బీడీలు అమ్ముకునేటోడని రేవంత్‌రెడ్డి ఎన్నోసార్లు విమర్శించారనీ, కేసీఆర్, కేటీఆర్, ఇతర నేతలు ఏనాడైనా అంత అధ్వాన్నంగా మాట్లాడారా? అని ప్రశ్నించారు. హెలికాప్టర్‌లో దానంను కేసీఆర్ ఎన్నోసార్లు తీసుకెళ్లారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే హైదరాబాద్‌లో కెసిఆర్‌కు తన ఇల్లు ఇస్తానన్న నాగేందర్ రెండు నెలల్లోపే ఎందుకు మనస్సు మార్చుకున్నారని ప్రశ్నించారు. బిసిల ఆత్మగౌరవం దెబ్బతీసిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పి మళ్లీ అదే పార్టీలోకి ఎలా వెళ్తున్నారని నిలదీశారు. రేవంత్‌రెడ్డి ఏ సామాజిక న్యాయం పాటిస్తున్నారని అందులో చేరుతున్నావని ప్రశ్నించారు. 2004లో టిడిపి అభ్యర్థిగా బిజెపి మద్దతుతో తాను ఎమ్మెల్యేగా గెలిచానన్న విషయాన్ని దానం మరువొద్దన్నారు. అలాంటి వ్యక్తి లౌకికవాదం కోసం కాంగ్రెస్‌లో చేరుతున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఎక్కువ కష్టాల్లో ఉంది కాబట్టే ఆ పార్టీలోకి వెళ్తున్నానని కెకె చెప్పడం సరిగాదని చెప్పారు. కె.విప్లవకుమార్ మాట్లాడుతూ..తన తండ్రి బిఆర్ఎస్‌ను వీడటం బాధాకరమన్నారు. ఈ వయస్సులో పార్టీ మారి ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా కెకె మనస్సు మార్చుకుని బీఆర్ఎస్‌లోనే కొనసాగాలని కోరారు. పదవుల కోసం కెకె కాంగ్రెస్‌లోకి వెళ్తున్నాడని తాను అనుకోవడం లేదన్నారు. తన సోదరి బీఆర్ఎస్ ద్వారా వచ్చిన మేయర్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాలని డిమాండ్ చేశారు. తాను ఎట్టిపరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌ను వీడబోనని స్పష్టం చేశారు. తాను కేకేపై చేస్తున్న విమర్శల వెనుక బీఆర్ఎస్ పెద్దల హస్తం ఉందనే వాదన అర్థరహితమన్నారు. రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణం చేసినపుడు ఫిరాయింపులను ప్రోత్సహించనని చెప్పి ఇపుడు చేస్తున్నదేమిటి? అని ప్రశ్నించారు.

నిల్‌కమల్ స్లీప్ ప్రచారకర్తగా రణ్‌బీర్ కపూర్

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రముఖ ఫర్నీచర్ కంపెనీ నిల్‌కమల్ స్లీప్ తన బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్‌ను నియమించుకుంది. దీంతో తమ పరుపుల వ్యాపారం మరింత పెరగనుందని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది. తమ కుటుంబంలోకి రణ్‌బీర్ కపూర్ రావడం ఎంతో సంతోషంగా ఉందని నిల్ కమల్ స్లీప్ హెడ్ ఈషన్ పరేక్ పేర్కొన్నారు. రణ్‌బీర్‌తో ప్రచారం తమ సంస్థకు మరింత పాపులారిటీని తేనుందన్నారు.

శంషాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

- కెబిఎన్ స్క్రాప్ షాపులో చెలరేగిన మంటలు
- పక్కనే ఉన్న ప్రియాంక గ్యాస్ ఏజెన్సీలో బూడిదైన ఫైళ్లు, పత్రాలు
- ట్యాంకర్లు, ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పివేత
- బాయ్స్ హాస్టల్‌కు అంటుకున్న మంటలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జన సంచారం అధికంగా ఉన్న ప్రదేశంలో శుక్రవారం పెద్ద ఎత్తున అగ్నిప్రమాదం జరిగింది. ప్రియాంక గ్యాస్ ఏజెన్సీ పక్కనే ఈ అగ్ని ప్రమాదం జరగడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బాధితులు, స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ రాళ్లగూడ రోడ్డులో ఎబిఎన్ స్క్రాప్ షాప్‌ను సాదిక్ హుస్సేన్, గౌస్ అనే వ్యక్తులు నిర్వహిస్తున్నారు. ఈ స్క్రాప్ షాపులో ప్లాస్టిక్ రీ సైక్లింగ్ చేస్తున్నారు. వివిధ ప్రదేశాల నుంచి సేకరించిన ప్లాస్టిక్ వస్తువులను మిషన్‌లలో వేసి మిక్చర్ చేసి వాటిని మార్కెట్ చేయడం వీరి పని. కాగా, ఈ షాప్‌లో శుక్రవారం ఉదయం 9 గంటలకు అకస్మాత్తుగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఆదర్శనగర్, ఆర్బీనగర్ హుడా కాలనీ వైపు పెద్ద ఎత్తున దట్టమైన పొగలు వ్యాపించాయి. మంటలు ఇంతకింతకీ అధికం కావడంతో షాప్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్లు వచ్చిన తర్వాత చాలా సేపటి వరకు ప్రయత్నం చేసి మంటలను ఆర్పేసారు. మూడు గంటలకు పైగా దట్టమైన పొగ మంటలు ఎగిసి పడ్డాయి. అంతకు ముందు స్థానిక ట్యాంకర్లను తీసుకువచ్చి మంటలను ఆర్పేందుకు ప్రయత్నాలు జరిగాయి. దాదాపు వందశాతం షాపు దగ్ధమైంది. ఈ షాపు చుట్టుపక్కనే ఉన్న బాయ్స్ హాస్టల్‌కు మంటలు వ్యాపించి ముందు భాగం తగలబడింది. అక్కడి నుంచి హాస్టల్లో ఉన్న అందరిని బయటకు తరలించారు. ఈ ప్రదేశంలో కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలు, జన నివాసాలు, షాపులు అధికంగా ఉన్నాయి. ప్రజలు ఎగబడి మొబైల్ ఫోన్లలో చిత్రీకరిస్తుంటే

పోలీసులు వాళ్లని చెదరగొట్టారు. వాహనాలను దారి మళ్లించారు.

ప్రభుత్వం ఆదుకోవాలి : షాపు యజమాని సాదిక్

ఇక్కడ ప్లాస్టిక్ రీసైకిల్ చేసి మార్కెట్ చేయడం జరుగుతుంది. అయితే రంజాన్ మాసం కారణంగా రీసైకిల్ చేసిన మాల్ పెద్ద ఎత్తున మిగిలిపోయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరగలేదు. పక్కనే ఉన్న ప్రియాంక గ్యాస్ ఏజెన్సీలో వేస్ట్‌గా పడేసిన పేపర్లు, వైర్లు కాల్చి వేయడంతో ఆ మంటలు స్క్రాప్ దుకాణంలోకి వ్యాప్తి చెందాయని ఆరోపించారు. ఇలా రెండు మూడుసార్లు పాత వస్తువులు కాలుస్తుంటే వద్దని వారించామని చెప్పారు. సుమారు రూ.తొమ్మిది నుంచి రూ.పది లక్షల ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

ప్రియాంక గ్యాస్ ఏజెన్సీ షెడ్‌లోకీ మంటలు

ప్రియాంక గ్యాస్ ఏజెన్సీ షెడ్ కింద నిల్వ ఉంచిన ఫైల్స్, పేపర్లు, పుస్తకాలకు మంటలు అంటు కొని దగ్ధమయ్యాయి. ప్రియాంక గ్యాస్ ఏజెన్సీ ప్రోప్రైటర్ విజయకుమార్ మాట్లాడుతూ.. ఆ మంటలకు తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. స్క్రాప్ షాపులో షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు అంటుకొని ఉండొచ్చని అన్నారు. అక్కడి మంటల వల్లే తమ ఏజెన్సీలో పేపర్లు కాలి పోయాయని అన్నారు. అధికారులు ఈ విషయంపై నిజనిర్ధారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

నమ్మక ద్రోహి కడియం శ్రీహరి

- తన పదవికి రాజీనామా చేయాలి
- దళిత నాయకులను ఎదగనీయని కుట్రదారు
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కుట్రలు, కుతంత్రాలు చేసి అధిష్టానానికి తప్పుడు సమాచారం అందిస్తూ నీచమైన రాజకీయాలు చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అని, కనీస నైతికత, వయస్సుపై గౌరవం ఉంటే ముందుగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తర్వాత ఏ పార్టీలోనైనా చేరాలని కడియం శ్రీహరికి బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బిఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమార్తె కడియం కావ్య బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న విషయం తెలిసిందే. ఈ విషయమై జిల్లా బిఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి ఎర్రబెల్లి, దాస్యం, పెద్ది సుదర్శన్ రెడ్డి తదితర నాయకులతో హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. గతంలో టిడిపిలో పనిచేసినపుడు ఆ పార్టీ నేత చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసి అనేక పదవులు అనుభవించారని గుర్తుచేశారు. ఎదుగుతున్న దళిత నాయకులపై కుట్రలు చేసి, చాడీలు చెప్పిన నీచమైన చరిత్ర శ్రీహరిదంటూ విమర్శించారు. గత అహంకార పూరిత చర్యలు మరిచి తెలంగాణ కోసం తాను, కెటిఆర్, పెద్ది నిస్వార్థంతో పార్టీలోకి ఆహ్వానించామన్నారు. బిఆర్ఎస్‌లోకి రాగానే నీ స్వార్థానికి విజయరామారావు, రాగమళ్ల పరమేశ్వర్, దొమ్మాటి సాంబయ్య, పసునూరి దయాకర్, అరూరి రమేష్.. తదితరులు బలైయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పదవులన్నీ అనుభవించిన కడియం : పెద్ది

పార్టీలోకి వచ్చిన కొద్ది కాలానికే ఎన్ని పదవులు ఉంటే అన్నింటిని అనుభవించిన చరిత్ర కడియం శ్రీహరిదంటూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఇప్పటికైనా శ్రీహరి రాజకీయ విలువలు, నిజాయితీ అంటూ నీతులు చెప్పడం మానుకోవాలని సూచించారు. కాగా, మీడియా సమావేశానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.. కడియం శ్రీహరి ఘటనపై ముందుగా ఆయనే మాట్లాడుతారని అందరూ భావించారు. కానీ ఆయన మీడియా సమావేశంలో ముభావంగా, నిశ్శబ్దంగా ఉండి ఏమీ మాట్లాడకుండా వెళ్లిపోయారు. దాంతో కడియం శ్రీహరి తర్వాత కాంగ్రెస్‌లోకి వెళ్లేవంతు ఎర్రబెల్లిదే అని అక్కడ గుసగుసలు వినిపించాయి. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకట రమణారెడ్డి, నన్నపునేని నరేందర్, హనుమకొండ జడ్పి చైర్ పర్సన్ సుధీర్ కుమార్, నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి, సుదందర్ రాజు యాదవ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

ప్రజలు తగిన బుద్ధి చెబుతారు : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

బిఆర్ఎస్ పార్టీకి, మాజీ సిఎం కెసిఆర్‌కు ద్రోహం చేసిన కడియం శ్రీహరికి, ఆయన కుమార్తె కడియం కావ్యకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సిఎం కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తన పదవి తర్వాత ఉప ముఖ్యమంత్రిగా, ఎంపిగా, ఎమ్మెల్సీగా అత్యున్నతమైన స్థానాలు ఇచ్చి కడియం శ్రీహరిని ఆదుకున్నారని గుర్తు చేశారు.